# NAAC INSPECTION – III CYCLE

## 8TH JANUARY, 2019









Welcome Banners





Dr. V. Subhashini honoured a bouquet to Chairperson Prof. Meena Rajiv Chandawarkar, Former Vice – Chancellor, Athani Road, Torvi, Vijaypur, Karnataka

Dr. K. Naveen Kumar honoured a bouquet to Member Co-ordinator Prof. Panchanatham Natarajan, Registrar, Dept. of Business Administration, Annamalai University, Annamalainagar, Tamilnadu




Welcome to NAAC Peer Team Members




Guard of Honour by NCC Cadets







Plantation Programme

# Newspaper clippings





హాజరైన ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఆచార్య మీనా రాజీవ్ చందా వార్కర్

## సామాజిక వికాసానికి పాటుపడాలి

**వన్‌టౌన్, జనవరి 10 :** విద్యాసంస్థలు సామాజిక వికాసానికి తమవంతు భాగస్వామ్యాన్ని అందించాలని కర్నాటక మహిళా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య మీనా రాజీవ్ చందా వార్కర్ అన్నారు. యూజీసీ నియమించిన నాక్‌ఫర్ టీమ్ ఈ నెల 8వ తేదీ నుంచి కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలను సందర్శించింది. ఈ కమిటీలో ఆచార్య మీనా రాజీవ్ చందా వార్కర్ చైర్‌పర్సన్, అన్నామలై విశ్వవిద్యాలయం (తమిళనాడు) రిజిస్ట్రార్ ఆచార్య పంచనాతమ్ నటరాజన్, జానకీదేవి బజాజ్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ (వార్ధా-మహారాష్ట్ర) ప్రిన్సిపాల్ ఆచార్య ఓం మహాదయం సభ్యులుగా హాజరయ్యారు. ఈ

**» ఆచార్య మీనా రాజీవ్ చందా వార్కర్**

బృందం కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించింది. కళాశాల అనుసరిస్తున్న విద్యావిధానం, మౌలిక సదుపాయాలను కూలంకుషంగా పరిశీలించింది. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర వర్గాలతో వేర్వేరుగా ప్రత్యేకంగా సమావేశమై ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుని పరిశీలన అనంతరం ముగింపు సభ జరిగింది. ఈ సభలో ఆచార్య మీనా రాజీవ్ చందా వార్కర్ మాట్లాడుతూ విద్యాసంస్థలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకూడదన్నారు. విద్యావిధానంలో సమాజాన్ని, పరిశ్రమలను భాగం చేయాలన్నారు. సామాజిక సేవలను అందించటంతో పాటుగా సామాజిక వికాసానికి భాగస్వామ్యం కావాలన్నారు. సమాజంపై గురువు పాత్ర అద్వితీయమన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దటానికి అధ్యాపకులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం నివేదిక ప్రతిని, సూచనలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావుకు అందజేశారు.

ఈ సమావేశానికి డాక్టర్ నారాయణరావు అధ్యక్షత వహించగా కళాశాల నాక్ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, నాక్ ఫర్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 11 January 2019
https://epaper.andhrajyothy.com/c/35695982

## సామాజిక వికాసానికి పాటుపడాలి




మాట్లాడుతున్న మీనా రాజీవ్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యాసంస్థలు సామాజిక వికాసానికి తనవంతు భాగస్వామ్యాన్ని అందించాలని కర్ణాటక మహిళా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య మీనారాజీవ్ చాంద్‌వార్కర్ అన్నారు. యూజీసీ నియమించిన నాక్ పీర్ బృందం ఈనెల 8వ తేదీ నుంచి కేబీఎన్ కళాశాలను సందర్శించింది. ఈ కమిటీలో ఆచార్య మీనా రాజీవ్ చాందావార్కర్ చైర్‌పర్సన్‌గా అన్నామలై విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పంచనాతమ్ నటరాజన్, జానకీదేవి, బజాజ్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ (వార్ధా- మహారాష్ట్ర) ప్రిన్సిపల్ ఆచార్య మహోదయలు సభ్యులుగా హాజరయ్యారు. ఈ బృందం కళాశాలలోని అన్ని విభాగాలను పరిశీలించింది. కళాశాల అనుసపరిస్తున్న విద్యా విధానం మౌలిక సదుపాయాలను కూలంకుషంగా పరిశీలించింది. అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులతో వేర్వేరుగా ప్రత్యేకంగా సమావేశమై ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పరిశీలన అనంతరం జరిగిన ముగింపు సభలో ఆమె మాట్లాడుతూ విద్యాసంస్థలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకూడదన్నారు. విద్యార్థులు రక్తదానం, ఇతర సామాజిక సేవలో చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. అనంతరం నివేదిక ప్రతిని, సూచనలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రావుకు అందజేశారు. నాక్ కన్వీనర్ వీ.సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

**Eenadu**

## సామాజిక వికాసానికి విద్యాసంస్థలు పాటుపడాలి




మాట్లాడుతున్న ఆచార్యమీనా రాజీవ్



పాల్గొన్న అద్యాపకులు

**వన్‌టౌన్, జనవరి 10 (ప్రభన్యూస్):** విద్యాసంస్థలు సామాజిక వికాసానికి తమవంతుగా భాగస్వామ్యాన్ని అందించాని కర్నాటక మహిళా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య మీనా రాజీవ్ చందావార్కర్ అన్నారు. యుజీసి నియమించిన నాక్ పీర్ టీమ్ ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి పాత బస్తీలోనికేబియన్‌కళాశాలనుసందర్శించింది. ఈ కమిటీలో ఆచార్య మీనా రాజీవ్ చందావర్కర్ ఛైర్‌పర్సన్‌గా అన్నామలై విశ్వవిద్యాలయం (తమిళనాడు) రిజిస్ట్రార్ ఆచార్య పంచనాతమ్ నగరాజన్, జానకీదేవి బజాజ్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ (వార్ధా-మహారాష్ట్ర) ప్రిన్సిపాల్ ఆచార్య ఓం మహోదయలు సభ్యులుగా హాజరయ్యారు. ఈ బృందం కళాశాలలోని అన్ని విభాగాల పనితీ రును పరిశీలించింది. కళాశాల అనుస రిస్తున్న విద్యావిధానం, మౌళిక సదుపా యాలను కూలంకుషంగా పరిశీలిం చింది. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు, పూర్వ విద్యార్ధులు, తలిదండ్రులు తదితర వర్గాలతో వేరు వేరుగా ప్రత్యేకంగా సమావేశమై ఆయా వర్గాలనుంచి అభిప్రాయాలనుతీసుకుంది. పరిశీలన అనంతరం జరిగిన ముగింపు సభలో ఆచార్య మీనా రాజీవ్ చందావార్కర్ మాట్లాడుతూ విద్యాసంస్థలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఆ దిశగా కేబియన్ కళాశాల చక్కని ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. ఆ ప్రయాణాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. కళాశాల విద్యార్ధులు రక్తదానం ఇతర సామాజిక సేవల్లో చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. అధ్యాపకులు, విద్యార్ధులు చక్కని ప్రతిభను కనబర్చుతున్నారన్నారు. నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్ధులను పయనింపజేయాలని సూచించారు. అదేవిధంగా సమాజంపై గురువు పాత్ర అద్వితీయమైందన్నారు. విద్యార్ధులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదద్దటానికి అధ్యాపకులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. అనంతరం నివేదిక ప్రతిని, సూచనలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అందజేసారు. డాక్టర్ వి. నారాయణ రావు అధ్యక్షత వహించారు. కళాశాల నాక్ కన్వీనర్ డాక్టర్ వి. సుభాషిణి వందన సమర్పణ చేసారు. నాక్ పీర్ కమిటీ సభ్యులు ఆచార్య పంచనాతమ్ నటరా జన్, ఆచార్య ఓం మహోదయలు హాజ రయ్యారు.

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 11 January 2019
epaper.prabhanews.com/c/35696015